క్లుప్తంగా

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

యాదమరి: మండలంలోని మాదిరెడ్డిపల్లె సచివాలయ పరిధిలో శుక్రవారం «వై ఏపీ నీడ్స్ జగన్» కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్‌బాబు పాల్గొననున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని కోరారు.

పకడ్బందీగా 'ఆడుదాం ఆంధ్రా'

పూతలపట్టు: 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి జాన్‌విక్టర్ ఆదేశించారు. గురువారం మండలంలోని మద్దులయ్యగారిపల్లె, పలు పాఠశాలల క్రీడా మైదానాలను ఎంపీడీఓ గౌరితో కలిసి పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు

చిత్తూరు రూరల్: చిత్తూరులోని టీటీడీ కల్యాణ మండపంలో గురువారం భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మొత్తం 86 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం చేశారు.

దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

- సోషల్ మీడియా ప్రతినిధులకు ఎమ్మెల్సీ భరత్ పిలుపు



గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

కుప్పం రూరల్: కుప్పంలో పని చేస్తున్న వైఎస్సార్ సీపీ సోషియల్ మీడియా ప్రతినిధులకు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు నవీన్‌కుమార్‌రాజు గురువారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని, అలాగే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని కోరారు.

ఘనంగా జగనన్న ఇళ్ల గృహ ప్రవేశాలు

రొంపిచెర్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలోని జగనన్న కాలనీలో ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, కోటా వెంకటరమణ, కరీముల్లా, సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

సదుం: జిల్లా స్థాయి కౌశల్ క్విజ్ పోటీల్లో ఎంజేపీ గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి బుధవారం తెలిపారు. కార్వేటినగరం డైట్ కాలేజీలో నిర్వహించిన పోటీల్లో మణి, రెడ్డిప్రసాద్, లక్ష్మీదీపక్ ప్రథమ స్థానం సాధించారని ఆయన చెప్పారు. 30న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వారు పాల్గొంటారని తెలిపారు.

ఆర్థికసాయం

కుప్పం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని డి.కె.పల్లెకు చెందిన వృద్ధురాలు గౌరమ్మ అనారోగ్యంతో గురువారం మరణించింది. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ ఆమె అంత్యక్రియల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సాయాన్ని పార్టీ నాయకులు కదిరప్ప, అరుణ్, భాస్కర్, మురుగన్ ద్వారా మృతురాలి కుటుంబానికి అందజేశారు.

కళ్లద్దాల పంపిణీ

వి.కోట: గుమ్మిరెడ్డిపల్లెకు చెందిన 50 మంది వృద్ధులు, మహిళలకు, పురుషులకు ఇటీవల జగనన్న సురక్షలో కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో కొందరికి వైద్యులు కళ్లద్దాలను సిఫార్సు చేశారు. గురువారం కళ్లద్దాలు అందడంతో వారికి పంపిణీ చేశారు. పంచాయతీ సచివాలయాల కన్వీనర్ సోమశేఖర్, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం

చౌడేపల్లె: ఎస్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి బి.శ్రీధర్, పరిశీలకులు నారాయణస్వామి తెలిపారు. అధ్యక్షుడిగా లింగమూర్తి, ప్రధాన కార్యదర్శిగా వెంకట సుబ్బాచారి, ఆర్థిక కార్యదర్శిగా సుధాకర్ నాయుడు, గౌరవాధ్యక్షుడిగా బీఎస్.ప్రకాష్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఏవీ.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా ఎస్.వెంకటస్వామి, పి.మోహన్, రమణప్ప, రెడ్డెప్ప, రమణయ్య, కార్యదర్శులుగా నాగరాజ, పీసీ విజయకుమారి, రేఖ, శివశంకర్‌రెడ్డి, ఆనంద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు చెప్పారు. అలాగే మహిళా విభాగం అధ్యక్షురాలిగా భారతి, కన్వీనర్‌గా సుమిత్రతోపాటు జిల్లా కౌన్సిలర్లు, ఉపాధ్యాయ వాణి కన్వీనర్, మైనార్టీ కన్వీనర్, సీపీఎస్ కన్వీనర్‌లను ఎన్నుకున్నట్టు తెలియజేశారు.

నాయకుడా..వెయ్యేళ్లు వర్థిల్లు



గుడిపాల: మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న విజయానందరెడ్డి



ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద అన్నదానం చేస్తున్న ఆరణి, అముద

- నగరంలో 150 మందికి భూ ధ్రువీకరణ పత్రాలు
- వాడవాడలా సంబరాలు
- విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం చిత్తూరులో ఘనంగా నిర్వహించారు. సీఎం పేరిట పలు ఆలయాల్లో పూజలు చేసి, వాడవాడలా కేక్‌లు కట్ చేసి, పార్టీ శ్రేణులు విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత నిస్తూ ఆ దిశగా రాష్ట్రాన్ని ముందుకు సీఎం తీసుకెళ్తున్నారన్నారు. విద్య, వైద్యంకు పెద్దపీట వేసిందన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాల ఫలాలు ఆయా వర్గాల దరికి చేరుతున్నాయన్నారు.

– స్థానిక సాంబయ్య కండ్రిగలో 150 మందికి భూ ధ్రువీకరణ పత్రాలను కార్పొరేటర్లు హరిణిరెడ్డి, అస్గర్‌భానులతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం నాయకులు సంతోష్ ఆధ్వర్యంలో రాస్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులు, బుద్ధిమాంద్యం పిల్లలకు అన్నదానం చేశారు. ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్‌సురేష్ నాయకత్వంలో కేక్‌కట్ చేసి అన్నదానం చేశారు. గాంధీ సర్కిల్ వద్ద డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి సారథ్యంలో కేక్‌కట్ చేసి బిర్యానీ పంచిపెట్టారు. పాతకోర్టు వద్ద నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్ ఆధ్వర్యంలో, సంతపేటలో మాజీ ఎమ్మెల్యే గోపినాథ్ కుమారుడు వైఎస్సార్ సీపీ నాయకుడు భూపేష్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, కార్పొరేటర్లు లక్ష్మణస్వామి, రాయల్‌కుట్టి, నవీన్, ఆలీ, మురళీకృష్ణ, జిల్లా వైఎస్సార్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డిశేఖర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జునైద్, నాయకులు ప్రతాప్, బాబ్జి, మనోహర్, నారాయణ, శేఖర్, అల్తాఫ్, కిషోర్, సీతాపతి, చాన్‌బాషా పాల్గొన్నారు.

జెడ్పీలో ..

చిత్తూరు కార్పొరేషన్: జెడ్పీ కార్యాలయంలో ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్ రమ్య తదితరులు సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే నగరంలోని ప్రభుత్వ వసతి గృహాల్లోని 2వేల మంది పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు అందజేసేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యశోదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

7,296మందికి చీరలు పంపిణీ

గుడిపాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి మండలంలో భారీ ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 9,276 మందికి చీరలతో పాటు ప్యాంట్, షర్ట్‌లను ఆయన పంపిణీ చేశారు.అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు.ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు మధుసూదన్‌రాయల్, హరిప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, రజనీకాంత్, గోపి, నవీన్, రాజా, వేలాది మంది మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిపాలలో..

మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు మనోహర్‌రెడ్డి, సుధాకర్, రవీంద్రారెడ్డి, సాయి, కారిమేఘన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

చీలాపల్లె సమీపంలోని ఎస్‌టి పాల్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ యోగలత సిగామణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 100మందికి పైగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, మాత్రలను పంపిణీ చేయడంతోపాటు మహిళలకు చీరలను అందజేశారు. అలాగే అన్నదానం చేశారు. డాక్టర్లు వినోద్‌ప్రభు, సురేష్, యాంగల్ మేరి, ప్రదీప్, షణ్ముగ, విగ్నేష్‌ప్రభు తదితరులు పాల్గొన్నారు.

కొంద్రెడ్డిపల్లెలో..

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలం కొంద్రెడ్డిపల్లె గ్రామస్తులు, సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. మునస్వామి, మధు, సభాపతి, అశోక్, మునిరత్నం, రమేష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కట్టమంచిలో..

చిత్తూరు కార్పొరేషన్: స్థానిక కట్టమంచిలో వైఎస్సార్ యువసేన ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, నాయకులు బాబీ, శివారెడ్డి, చిరంజీవి, మనోహర్ రెడ్డి, మనోజ్, శేఖర్, సిద్ధు, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

అనంతాపురంలో ..

చిత్తూరు రూరల్: అనంతాపురంలో జెడ్పీటీసీ ఎంఎస్ బాబునాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎంపీటీసీ సుదర్శన్, రంజన్, భాస్కర్‌నాయుడు, పట్టాభి, పీటర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతాపురంలో..

చిత్తూరు(పూతలపట్టు): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెయ్యేళ్లు వర్థిల్లాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్ రెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని పూతలపట్టు సచివాలయం-1లో కేక్ కట్ చేశారు, పి.కొత్తకోట ఆస్పత్రిలో గౌహతి రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సేవాదళ్ అధ్యక్షుడు భరత్, నాయకులు తేజశ్వర్‌రెడ్డి, గుణేశ్వర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్లు జగనన్నే ముఖ్యమంత్రి

కాణిపాకం(యాదమరి) కాణిపాకం ఆలయం వెలుపల ఎంఎస్‌బాబు కేక్ కట్‌చేసి పంచారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధించి జగనన్న ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. జగనన్న మరో 30 సంవత్సరాలు సీఎంగా ఉంటూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడం ఖాయమన్నారు. వైఎస్సార్ సీపీ ఐరాల మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి, కాణిపాకం సర్పంచ్ శాంతిసాగర్ రెడ్డి, కాణిపాక ఆలయ చైర్మన్ సతీమణి జగద, కాణిపాకం వైస్ చైర్మన్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయంలో సీఎం పేరిట పూజలు

కాణిపాకం(యాదమరి) కాణిపాక శ్రీవరసిద్ది వినాయక స్వామి ఆలయంలో సీఎం పేరిట పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు ప్రత్యేక అభిషేక పూజలు చేయించారు. ఆలయ ఈఓ వెంకటేశు స్వాగతం పలికి పూజలు చేయించారు. ఆలయం వెలుపల ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

యాదమరిలో

స్థానికంగా పార్టీ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి కేక్ కట్‌చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంపీపీ సురేష్‌బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి హరనారాయణరెడ్డి, హెచ్‌ఎం గిరిరాజ పాల్గొన్నారు.



పూతలపట్టు : కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కుమారి

బంగారుపాళెంలో..

బంగారుపాళెం : స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేరిట అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమారరాజా మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నారేసోమశేఖర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

పూతలపట్టులో..

పూతలపట్టు: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి పంచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆకనంబట్టు, పోటుకనుమ, పి.కొత్తకోట పంచాయతీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పి.కొత్తకోట వేము ఇంజినీరింగ్ విద్యార్థులు కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. వైఎస్ ఆర్‌సీపీ పెనుగొండ పరిశీలకుడు బాబురెడ్డి, ఎంపీపీ కుమారి, మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, లోకేష్ రెడ్డి, సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి,మాసిలామణి, సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీలు ద్వారకనాథరెడ్డి, మురళీకృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షుడు దొరస్వామిరెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

తవణంపల్లెలో రక్తదానం

తవణంపల్లె: మండలంలోని నారాయణాద్రి కల్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని పారిశ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు జి.ప్రకాష్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు హరిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి ప్రారంభించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సీఎం పేరిట ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అరగొండ కొత్త బస్టాండు వద్ద సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజేశ్వరమ్మ, కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



చాక్లెట్లు, బిస్కెట్ బాక్స్‌లను జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్యకు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్, ఎంపీ

శబరిమలలో జగనన్న జన్మదిన వేడుకలు

యాదమరి: శబరిమలలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు.. మాజీ ఎంపీపీ సుందరమ్మ కుటుంబ సభ్యులు అయ్యప్ప మాల ధరించి శబరిమలకు వెళ్లారు. అక్కడ సీఎం చిత్రపటం ఉంచి, కేక్ కట్‌చేసి పంచారు. అక్కడ ఉన్న ఆంధ్రరాష్ట్ర అయ్యప్ప భక్తులు సైతం జై జగన్, జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు. నాయకులు గోందివాళ్లపూరు బాబు పాల్గొన్నారు.





తవణంపల్లె: రక్తదాన శిబిరంలో నాయకులు



చిత్తూరు కార్పొరేషన్ : కట్టమంచిలో అన్నదానం చేస్తున్న చుడా చైర్మన్, నాయకులు



బంగారుపాళెం: అన్నదానం చేస్తున్న నేతలు



యాదమరిలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి



పండ్లను పంపిణీ చేస్తున్న శైలజాచరణ్‌రెడ్డి



గుడిపాల: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



గుడిపాల: చీరలు ఇస్తున్నన్న యోగలతి సిగామణి

నవరత్నాలతో ఇంటింటా ఆనందం



బంగారుపాళెం: మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి



పూతలపట్టులో పార్టీ జెండా ఆవిష్కరణ

బంగారుపాళెం: నవరత్న పథకాల లబ్ధితో ఇంటింటా ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రదాతగా నిలిచారని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని మొగిలి సచివాలయంలో గురువారం సాయంత్రం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. జగనన్న పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరించారు. సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలన్నారు. ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్, సర్పంచ్ మనోహరి, ఎంపీటీసీ సభ్యురాలు శ్యామల, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

పూతలపట్టు: పోటుకనుమ పంచాయతీ పరిధిలో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈనెల 13వ తేదీన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జెండా దిమ్మెను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చేసిన విషయం తెలిసిందే. ఆ జెండా స్థానంలో కొత్తదాన్ని ఆవిష్కరించారు. పార్టీ పెనుగొండ పరిశీలకుడు బాబురెడ్డి, ఎంపీపీ కుమారి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 227మందికి ఉద్యోగాలు



ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు

చిత్తూరు కలెక్టరేట్ : తమ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో 227 మంది ఉద్యోగాలు సాధించారని విజ్ఞానసుధ డిగ్రీ కళాశాల చైర్మన్ శ్రీధర్ తెలిపారు. నగరంలో మురుగానిపల్లెలోని ఆ కళాశాలలో గురువారం ఏడు ఎంఎన్‌సీ కంపెనీలు ప్రాంగణ ఎంపికలు నిర్వహించాయి. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.2.25 లక్షల నుంచి రూ.3.20 లక్షల వరకు వార్షిక వేతనం ఇస్తారన్నారు.ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మామిడి సస్యరక్షణపై సదస్సు

బంగారుపాళెం: స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం మామిడి రైతులకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి మండల ఉద్యానశాఖాధికారి లక్ష్మీప్రసూన తెలిపారు. ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. మామిడి పూత, పిందె దశలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

జగనన్నతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



బంగారుపాళెం:మంగళపల్లెలో ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో ప్రజాప్రతినిధులు

బంగారుపాళెం: పేదింటి పిల్లల చదువులకు పెద్దపీట వేసి వారికి ఉజ్వల భవిష్యత్ అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, ఎంపీపీ అమరావతి అన్నారు. గురువారం మండలంలోని మంగళపల్లె, గుండ్లకట్టమంచి జెడ్పీ హైస్కూళ్లలో ట్యాబ్‌లను విద్యార్థులకు అందజేశారు. వారు మాట్లాడుతూ నాడు-నేడుతో వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్, కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్‌మహ్మద్, ఎంఈఓలు నాగేశ్వర్‌రావు, రమేష్‌బాబు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



తవణంపల్లె హైస్కూల్లో ట్యాబ్‌ల పంపిణీ

తవణంపల్లె: స్థానిక హైస్కూల్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను పారిశ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు జి.ప్రకాష్ రెడ్డి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదవాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓలు హేమలత, త్యాగరాజులు రెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్‌కలాంఆజాద్, హెచ్‌ఎం శ్రీరంజని, నాయకులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలి



బంగారుపాళెం :బహుమతులు పొందిన విద్యార్థులు

బంగారుపాళెం: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలని హెచ్‌ఎం రాజేంద్రన్ అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా విద్యా విభాగం కన్వీనర్ అరుణ్ శివప్రసాద్ మాట్లాడుతూ 11 పాఠశాలల నుంచి 14 టీమ్‌లుగా 42 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. జనవరి 7న పలమనేరులో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఐరాలలో..

మండలంలోని కాణిపాకం హైస్కూల్లో విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంఈఓ రుషేంద్రబాబు బహుమతులు అందజేశారు.

లైటింగ్ సామర్థ్యం పెంపుతో కొత్త సొబగులు



వీధి దీపాలను పరిశీలిస్తున్న కమిషనర్, అధికారులు

చిత్తూరు అర్బన్: ప్రజలు, వాకర్ల సౌకర్యార్థం గంగినేని చెరువు కట్టపై మెరుగైన కొత్త లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు మునిసిపల్ కమిషనర్ డాక్టర్ జె. అరుణ చెప్పారు. గురువారం ఉదయం కమిషనర్ చెరువు కట్టపై లైటింగ్ సామర్థ్యం పెంపు పనులను పరిశీలించారు. ఇక్కడ 70 వాట్స్ బల్బుల స్థానంలో 150 వాట్స్ బల్బులను ఏర్పాటు చేస్తుండడంతో కమిషనర్ బల్బుల నాణ్యతను పరిశీలించారు. కట్ట అంచుల్లో ముళ్లకంపలను తొలగించాలని, పుట్టినరోజు సంబరాలు, ఇతరత్రా చిన్నచిన్న వేడుకలు చేసుకోవడానికి అనువుగా చెరువు కట్టను మరింతగా సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, ఎంఈ గోమతి, డీఈ వెంకటప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిన్నయ్య, ఏఈ రవీంద్ర లోకేష్, లైటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కందూరులో ఆర్య వైశ్యుల శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న ఆర్య వైశ్య నేతలు

సోమల: అయోధ్య ఆలయానికి సంబంధించిన అక్షింతలు కందూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలోని శ్రీరామమూర్తి ఆలయానికి గురువారం చేరుకున్నాయి. వీటిని సేకరించి 250 కేజీల బియ్యం, నెయ్యిలో కలిపి పది గ్రామాలకు పంపిణీ చేయనున్నట్టు ఆర్య వైశ్య సంఘ నాయకులు తెలిపారు. గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. సురేష్ బాబు,కుమార్, ప్రసన్నలక్ష్మి, నరేంద్ర గుప్తా, నాగభూషణం పాల్గొన్నారు.